# మారద వెంకయ్య

# MAARADA VENKAYYA

# భాస్కర శతకము

# BHĀSKARA ŚATAKAMU

**Translated by**

**R.V.S. SUNDARAM**

**Tattva Heritage Foundation**

**Bhaskara Satakamu – an English Translation**

Translated from Telugu by
R.V.S. Sundaram
Ph. 91+ 9844015759

© 2026 Tattva Heritage Foundation

First Edition: August 2026

ISBN: 978-81-985025-8-2

Published by
Tattva Heritage Foundation
Kolkata, India

All rights reserved. No part of this publication may be reproduced, stored, or transmitted in any form without the prior written permission of the publisher.

The views and interpretations expressed in this book are those of the author. The publisher does not take responsibility for any errors or omissions.

For permissions, enquiries, rights-related matter, please contact:

Manish Maheshwari
Tattva Heritage Foundation
namaste@tattvaheritage.org

Cover design by Arunkumar G, Mysuru.

Printed at Akshara Imprints, Bengaluru

Typeset by Dr. Lakshman

# INTRODUCTION

Telugu literature is enriched by several types of literary genres. *Sataka*, or a century poem, is one among them. As the name suggests, it is a poem consisting of one hundred verses, each of which is independent and has its own theme. Such independent verses are called *muktakas*.

Satakas are found in Sanskrit, Kannada, and other languages, but in Telugu, they are among the most popular literary forms and exist in thousands. This genre has an interesting history in Telugu, as it has been widely used by poets to exhibit their creativity and skill in composing verses in one or two metres.

Certain conventions are followed while composing a century poem. Although *Sataka* literally means a hundred, poets do not necessarily limit themselves to exactly one hundred verses. A Sataka may contain one hundred and eight or one hundred and sixteen verses. Each verse typically ends with a refrain—either one or two words, or sometimes the fourth line—which is repeated throughout the work. Because of this structural feature, a Sataka is usually composed in a single metre or in two closely related metres.

Generally, century poems are classified into three categories: *Bhakti*, *Niti*, and *Sringara* Satakas. Bhartrihari is well known for these three types. The same classification applies to Telugu Satakas as well. In addition to these, Telugu literature includes many other types such as satirical,

historical, philosophical, and descriptive Satakas. Some Satakas also take the form of treatises, narratives, or descriptive works.

The history of Telugu Satakas includes elements of humour, satire, and didacticism. Composing a Sataka was often considered a test of a poet's ability to create metrical compositions, sometimes even instantaneously. It was also used as a criterion for gaining entry into a king's court. The tradition of composing one hundred verses extempore has long been valued in Telugu literary culture, and such displays of skill continue among scholars even today.

Satakas in general, and Bhakti Satakas in particular, express personal experiences and innermost feelings. They reflect the author's personality, lifestyle, scholarship, and social consciousness.

Sataka literature in Telugu has a long history of over eight hundred years. It is believed that Mallikarjuna Panditaradhya (12th century CE) composed a Sataka with the refrain "Srigiri Mallikarjuna," although the work is no longer available. Among the earliest extant Satakas are Yathavakkula Annamayya's *Sarveswara Satakamu* and Palkuriki Somanatha's *Vrishadhipa Satakamu*, both belonging to the thirteenth century. *Sumati Satakamu*, probably composed by a Jaina poet named Sumati, may be the earliest extant Telugu Sataka. This highly popular didactic work is believed to have been composed in the twelfth century. Hundreds of other Satakas, spanning various categories, have been composed over the centuries and continue to be written by both emerging poets and established scholars.

# Bhaskara Sataka

*Bhaskara Sataka* is one of the most popular century poems in Telugu. The text itself does not indicate the name of the author. Traditionally, it is attributed to Maarada Venkayya of the seventeenth century. There are several oral accounts about the author; although they lack historical authenticity, they highlight the distinctive nature of the Sataka.

One such story speaks of the sons of a Brahmin who approached King Bhaskara to resolve a dispute over their inheritance. The king asked them to compose a poem, but they expressed their inability to do so. He then instructed them to return with at least a century poem. The brothers agreed to collaborate: the elder brother composed the first part of each verse, while the younger brother completed it with the refrain “Bhaskara.”

This and similar stories appear to be based on the stylistic features of the verses. Each verse is carefully structured in two parts: the first presents a general statement, often in the form of advice or a moral, while the second supports it with illustrative references, typically drawn from the great epics and Puranas. It is likely that such stories were later constructed to explain this distinctive structure.

According to another account, the author fell ill and recovered by the grace of the Sun. In gratitude, he composed the *Bhaskara Sataka*. The title recalls the famous *Surya Sataka* of Mayura; however, both the theme and presentation of *Bhaskara Sataka* are entirely different.

The *Bhaskara Sataka* of Maarada Venkayya is composed in two closely related metres, namely *Utpalamala* and *Champakamala*. These are syllable-based metres of

Sanskrit origin that are widely used in Telugu and Kannada. However, they are not found in classical Sanskrit literary works or standard treatises on prosody. Only one or two *Champakamala* vṛttas—referred to as *Saarasa* or *Champakaavali*—are occasionally mentioned in Sanskrit sources.

● ● ●

# భాస్కర శతకము

1. శ్రీగల భాగ్యశాలిఁ గడుఁ జేరఁగవత్తురు తారుదారె దూ
రాగమన ప్రయాసమున కాదట నోర్చియునైన నిల్వ ను
ద్యోగముచేసి; రత్ననిలయుండని కాదె సమస్తవాహినుల్
సాగరుఁ జేరుటెల్ల మునిసన్నుత మద్గురుమూర్తి భాస్కరా.

Bhaskara!
O my Guru, acclaimed by all ascetics!
People go to the wealthy with great effort,
From distant places, enduring every difficulty.
Is it not because of the presence of gems
that all rivers flow into the ocean.

2. అంగన నమ్మరాదు తన యంకెకురాని మహాబలాఢ్యు వే
భంగుల మాయలొడ్డి చెఱుపం దలపెట్టు, వివేకియైన సా
రంగధరుం బదంబులుఁ గరంబులుఁ  గోయగ జేసెఁ దొల్లి చి
త్రాంగి యనేకముల్ నుడువరాని కుయుక్తులుపన్ని భాస్కరా.

Bhaskara!
A woman is not to be trausted.
She will ruin even strong men who resist her,
Using every trick.
In the past, Chitrangi,
With her cunning and unfathomable arguments,
Caused the wise Sarangadhara to be punished,
Having his limbs cut off.[1]

3. అక్కఱపాటువచ్చు సమయంబునఁ జుట్టములొక్క రొక్కరి
నక్కువ నుద్ధరించుటలు మైత్రికిఁజూడఁగ యుక్తమే సుమీ
యొక్కట నీటిలో మెరక నోడల బండ్లను బండ్లనోడలున్
దక్కక వచ్చుచుండుట నిదానముగాదె తలంప భాస్కరా.

Bhaskara!
When it is needed,
It is only natural that relatives help each other
with friendly nature.
Is it not natural that carts are carried on boats in water,
And boats are carried on carts on land?

4. అడిగినయట్టి యాచకుల యాశ లెఱుంగక లోభవర్తియై
కడిపిన ధర్మదేవత యొకానొకయప్పుడు నీదు వాని కె
య్యెడల నదెట్లు పాలు తమకిచ్చునె యెచ్చటనైన లేగలన్
గుడువఁగ నీనిచోఁ గెరలి గోవులు తన్నునుగాక భాస్కరా.

Bhaskara!
Not knowing the needs of a mendicant,
If anyone drives him away out of greed,
The god of Dharma will not grant him anything.
If a calf is not allowed to drink milk,
How can the enraged cow give milk?

5. అతిగుణహీనలోభికిఁ బదార్థము గల్గిన లేకయుండినన్
మితముగఁగాని కల్మిగల మీఁదట నైన భుజింపఁ డింపుగా
సతమని నమ్మ దేహమును సంపద నేఱులునిండి పాఱినన్
గతుకగఁజూచుఁ గుక్క తన కట్టడ మీఱక యెందు భాస్కరా.

Bhaskara!
A greedy person without merit,
Whether he has food or not,
Does not relish or eat.
Even after acquiring wealth,
He believes his body and possessions are permanent.
Even when rivers overflow with water,
A dog licks and chews in its own way.

6. అదను దలంచి కూర్చి ప్రజనాదర మొప్ప విభుండు కోరినన్
గదిసి పదార్థ మిత్తురటు కానక వేగమె కొట్టి తెండనన్
మొదటికి మోసమౌఁ బొదుగుమూలముఁగోసినఁబాలు గల్గునే
పిదికినఁగాక భూమిఁ బశుబృందము నెవ్వరికైన భాస్కరా.

Bhaskara!
When a king shows love to his people
At the proper time, they offer him wealth when asked.
But if the people are oppressed, the king gains nothing.
For milk must be drawn gently from cows—
Not by cutting the udder.

7. అనఘునికైనఁ జేకుఱు ననర్హునిగూడి చరించినంతలో
మన మెరియంగ నప్పు డవమానము లీ ధరిత్రియందు నే
యనువుననైనఁ దప్పవు యథార్థము తానది యెట్టులన్నచో
నినుమునుగూర్చి యగ్నినలయింపదె సమ్మెట పెట్టు భాస్కరా.

Bhaskara!
Even a man who is not a sinner
Will be humiliated and ruined
In the company of a worthless person.
This, in any case, is the truth:
In association with iron,
Fire too is harassed by the hammer.

8. అలఘుగుణ ప్రసిద్ధుఁడగునట్టి ఘనుండొక డిష్టుఁడై తనున్
వలచి యొకించు కేమిడిన వానికి మిక్కిలి మేలు చేయుగా
తెలిసి కుచేలుఁడొక్క కొణిదెండటుకుల్ దనకిచ్చినన్ మహా
ఫలదుఁడు కృష్ణుఁడత్యధిక భాగ్యము నాతనికీఁడె భాస్కరా.

Bhaskara!
If a man of incredible merit
Receives a little from his friend with love,
He repays doubly well.
When Kuchela offered a handful of flattened rice,
Krishna bestowed upon him abundant fortune.[2]

9. అవని విభుండు నేరుపరియై చరియించినఁ గొల్చువార లె
ట్లవగుణులైన నేమి పనులన్నియుఁ జేకుఱు వారిచేతనే
ప్రవిమలనీతిశాలియగు రామునికార్యము మర్కటంబులే
తవిలి యొనర్పవే? జలధి దాటి సురారులఁ ద్రుంచి భాస్కరా.

Bhaskara!
If the king is brilliant,
Even servants of weak character
Will be inspired to take up work.
The man of virtue, Rama, fulfilled his task
By slaying demons,
Crossing the ocean
With the support of monkeys.[3]

10. ఆదరమింతలేక నరుఁ డాత్మబలోన్నతి మంచివారికిన్
ఖేదము చేయుటం దనదు పేర్మికిఁ గీడగు మూలమెట్లమ
ర్యాద హిరణ్యపూర్వకశిపన్ దనుజుండు గుణాఢ్యుఁడైన ప్ర
హ్లాదున కెగ్గుజేసి ప్రళయంబును బొందఁడె మున్ను భాస్కరా.

Bhaskara!
If a man, showing no concern or love,
Displays his strength
And harms people of noble character,
He ruins himself.
The demon Hiranyakasipu.
Tormented the righteous Prahlada,
But in the end, met his own destruction.[4]

11. ఆరయ నెంత నేరుపరియై చరియించిన వాని దాపునన్
గౌరవ మొప్పఁగూర్చు నుపకారి మనుష్యుఁడు లేక మేలుచే
కూఱదదెట్లు? హత్తుగడగూడునె చూడఁ బదాఱువన్నె బం
గారములోననైన వెలిగారము గూడకయున్న భాస్కరా.

Bhaskara!
Whatever be the skill,
One must have a helpful companion;
Without one, there is no prosperity.
Even pure gold does not shine
Without contact with borax.

12. ఈక్షితి నర్థకాంక్ష మది నెప్పుడు పాయక లోకులెల్ల సం
రక్షకుఁడైన సత్ప్రభుని రాకలఁగోరుదు రెందుఁ జంద్రికా
పేక్షఁ జెలంగి చంద్రుఁడుదయించు విధంబునకై చకోరపుం
బక్షులు చూడవే యెదు రపారమదంబునుబూని భాస్కరా.

Bhaskara!
Shunning greed for money,
People long for the arrival of a good king,
A true protector.
As the chakora bird waits for the rising moon
And drinks its light.[5]

13. ఈ జగమందుఁ దామనుజుఁ డెంత మహాత్మకుఁడైన దైవమా
తేజము తప్పఁజూచునెడఁ ద్రిమ్మరి కోల్పడు నెట్లన న్మహా
రాజకుమారుఁడైన రఘురాముఁడు గాల్నడఁ గాయలా కులున్
భోజనమై తగన్వనికిఁబోయి చరింపఁడె మున్ను భాస్కరా.

Bhaskara!
A man, however great he may be in this world,
Becomes a wanderer in the land
If he loses the mercy of God.
In ancient times, Prince Rama, though noble,
Roamed the forests,
Living only on unripe fruits and leaves.

14. ఉరుకరుణాయుతుండు సమయోచిత మాత్మఁదలంచి యుగ్రవా
క్పరుషతఁజూపినన్ ఫలముగల్గుట తథ్యముగాదె యంబుదం
బురిమిన యంతనే కురియకుండునె వర్షము లోకరక్షణ
స్థిరతరపౌరుషంబున నశేషజనంబు లెఱుంగ భాస్కరా.

Bhaskara!
Even a man of deep compassion
Speaks harshly when the situation demands—
Yet it yields good results.
A cloud thunders before it rains,
Only to serve the world.

15. ఉరుగుణవంతుఁడొర్లు దనకొండపకారము సేయునప్పుడున్
బరహితమేయొనర్చు నొకపట్టుననైనను గీడు సేయగా
నెఱుఁగడు నిక్కమేకద యదెట్లనఁ గవ్వముబట్టి యెంతయున్
దరువఁగఁజొచ్చినం బెరుగు తాలిమినీయదె వెన్న భాస్కరా.

Bhaskara!
Even if one is extremely harmful,
A man of great merit remains ever helpful.
This is the truth.
Even when churned with a stick,
Curd still yields butter in abundance.

16. ఉరుబలశాలినంచుఁ దనునొల్లని యన్య పతివ్రతాంగనా
సురతము గోరునేని కడ సుమ్మది భూతికిఁ బ్రాణహానియౌ
శిరములుగూల రాఘవునిచే దశకంఠుఁడు గ్రుంగిపోవఁడే
యెఱుఁగక సీతకాసపడి యిష్టుల భృత్యులఁగూడి భాస్కరా.

Bhaskara!
If, thinking himself powerful,
A man covets another’s faithful wife,
It leads to his destruction.
When ten-headed Ravana desired Sita,
He lost his heads—
And with them, his companions and servants.

17. ఊరక వచ్చుఁ బాటుపడ కుండినవైన ఫలంబదృష్టమే
పాఱఁగఁగల్గువానికిఁ బ్రయాసము నొందిన దేవదానవుల్
వారలటుండగా నడుమవచ్చిన శౌరికిఁగల్గెగాదె శృంగా
రపుఁబ్రోవు లక్ష్మియును గౌస్తుభరత్నము రెండు భాస్కరా.

Bhaskara!
If fortune smiles upon a man,
He gains unexpected blessings.
When gods and demons strove together,
Vishnu appeared, taking for himself
Lovely Lakshmi and the Kaustubha gem.[6]

18. ఊరక సజ్జనుండొదిగియుండిన నైన దురాత్మకుండు ని
ష్కారణ మోర్వలేక యపకారముచేయుట వాని విద్యగా
చీరెలు నూఱుటంకములు చేసెడివైనను బెట్టెనుండగాఁ
జేరి చినింగి పోఁగొఱుకు చిమ్మటకేమి ఫలంబు భాస్కరా.

Bhaskara!
Even when a virtuous man is humble in his actions,
A wicked person remains destructive by nature.
Cloth worth a hundred gold coins
Is spoiled when torn
By a small, poisonous moth .

19. ఎట్టుగఁబాటుపడ్డ నొకయించుక ప్రాప్తములేక వస్తువుల్
పట్టుపడంగ నేరవు నిబద్ధి సురావళిఁగూడి రాక్షసుల్
గట్టు పెకల్చి పాల్కడలిఁ గవ్వముచేసి మధించిరంతయున్
వెట్టియెకాక యేమనుభవించిరి వారమృతంబు భాస్కరా.

Bhaskara!
Whatever the effort, one gains nothing
without fortune.
It is true—
When demons and gods churned the milky ocean,
they laboured together;
yet did all of them taste the nectar?[7]

20. ఎడపక దుర్జనుం డొరుల కెంతయుఁగీడొనరించుఁగానియే
యెడలను మేలు సేయఁ డొకయించుకయైనను; జీడపుర్వు తా
జెడఁదినునింతెకాక పుడిసెండు జలంబిడి పెంచనేర్చునే
పొడవగుచున్న పుష్ప ఫలభూరుహమొక్కటినైన భాస్కరా.

Bhaskara!
A wicked person ever harms others;
never does he intend even the smallest good.
The plant louse feeds upon the leaf—
does it ever water the plant to make it bloom
with flowers and fruit?

21. ఎడ్డెమనుష్యుఁడే మెఱుఁగు నెన్ని దినంబులుగూడి యుండినన్
దొడ్డ గుణాఢ్యునందుఁగల తోరపు వర్తనలెల్లఁ బ్రజ్ఞఁ బే
ర్పడ్డ వివేకిరీతి; రుచిపాకము నాలుక గాకెఱుంగునే?
తెడ్డది కూరలోఁ గలయఁ ద్రిమ్మరుచుండిననైన భాస్కరా.

Bhaskara!
How can a foolish man truly understand
the noble deeds of the virtuous,
even after long acquaintance?
The ladle that moves through the curry
never knows its taste.

22. ఎప్పు డదృష్టతామహిమ యించుక పాటిలునప్పు డింపుసొం
పొప్పుచునుండుఁగాక యదియొప్పని పిమ్మట రూపు మాయుగా
నిప్పున నంటియున్న యతినిర్మలినాగ్ని గురుప్రకాశముల్
దప్పిన నట్టిబొగ్గనకుఁ దా నలుపెంతయుఁ బుట్టు భాస్కరా.

Bhaskara!
When fortune smiles, everything shines.
When fortune fades,
all brightness fades with it.
When the glowing fire dies,
only charcoal remains.

23. ఏగతిఁ బాటుపడ్డఁ గలదే భువి నల్పునకున్ సమగ్రతా
భోగము భాగ్యరేఖగల పుణ్యునకుంబలె? భూరిసత్త్వసం
యోగ మదేభకుంభయుగళోద్ధిత మాంసము నక్కకూనకే
లాగు ఘటించు సింహము దలంచినఁ జేకుఱుగాక భాస్కరా.

Bhaskara!
Whatever effort he may make,
can a mean man enjoy life
like one blessed with merit?
How can a jackal's cub
taste the rich flesh from the forehead
of an elephant
unless a lion has slain it?

24. ఏడ ననర్హుఁడుండు నట కేగు ననర్హుఁడు నర్హుఁడున్నచోఁ
జూడఁగనొల్లఁ డెట్లన నశుద్ధగుణస్థితి నీఁగ పూయముం
గూడిన పుంటిపై నిలువఁగోరిన యట్టులు నిల్వనేర్చునే
సూడిద పెట్టు నెన్నుదుటి చొక్కపుఁ గస్తురిమీఁద భాస్కరా.

Bhaskara!
The unworthy seek the company
of the unworthy.
They turn away from the noble.
A fly delights in filth—
it settles on a festering wound.
Will it ever choose the fragrant musk
adorning the forehead?

25. ఏల సమస్త విద్యల నొకించుక భాగ్యముఁ గల్గియుండినన్
జాలు ననేకమార్గముల సన్నుతికెక్క నదెట్లొకోయనన్
రాలకు నేడ విద్యలు తిరంబుగ దేవరరూపు చేసినన్
వ్రాలి నమస్కరించి ప్రసవంబులు పెట్టరె మీఁద భాస్కరా.

Bhaskara!
What use is right knowledge?
A little fortune alone can win abundant praise.
Rocks know nothing—
yet, when carved into the image of God,
people bow and worship.

26. ఒక్కఁడెచాలు నిశ్చలబలోన్నతుఁడెంతటి కార్యమైనఁ దాఁ
జక్కనొనర్పఁ గౌరవులసంఖ్యులు పట్టిన ధేనుకోటులం
జిక్కఁగనీక తత్త్రబలసేన ననేక శిలీముఖంబులన్
మొక్కవడంగఁజేసి తుదముట్టఁడె యొక్క కిరీటి భాస్కరా.

Bhaskara!
One resolute, strong man can set all things right.
Countless Kauravas seized cows with force
Yet Arjuna, alone, defeated them,
shaming them with his arrows.[8]

27. కట్టడదప్పి తాము చెడుకార్యముఁ జేయుచునుండిరేని దోఁ
బుట్టినవారినైన విడిపోవుట కార్యము; దౌర్మదాంధ్యముం
దొట్టిన రావణాసురునితో నెడఁబాసి విభీషణాఖ్యుఁడా
పట్టున రాముఁజేరి చిరపట్టము గట్టుకొనండె భాస్కరా.

Bhaskara!
One who commits wicked deeds,
defying all customs,
will fall away from kin and kind.
Vibhishana left Ravana who was blinded by desire
Joined Rama, and was crowned.

28. కట్టడయైన యట్టి నిజకర్మము చుట్టుచు వచ్చి యేగతిం
బెట్టునొ పెట్టినట్లనుభవింపక తీరదు, కాళ్లు మీఁదుగా
గిట్టక వ్రేలుఁడంచుఁ దలక్రిందుగఁ గట్టిరె యెవ్వరైన నా
చెట్టున గబ్బిలంబులకుఁ జేరిన కర్మముగాక భాస్కరా.

Bhaskara!
When past deeds close in and guide one’s path,
None can escape their consequence.
Who hung the bat upside down from the tree?
It is bound by its own doing.

29. కట్టడ లేని కాలమునఁ గాదు శుభం బొరులెంతవారు చే
పట్టిననైన మర్త్యునకు భాగ్యమురాదను టెల్లఁగ ల్ల కా
దెట్టని పల్కినన్ దశరథేశ వశిష్టులు రామమూర్తికిన్
బట్టము కట్టఁగోరి రది పాయక చేకుఱె నోటు భాస్కరా.

Bhaskara!
When fate turns against a man,
Even favour from others brings no fortune.
Dasaratha wished it,
Vasishtha ordained it—
Yet was Rama ever crowned then?

30. కానక చేరఁ బోల దతికర్ముఁడు నమ్మికలెన్ని చేసినం
దానది నమ్మి వానికడ డాయఁగ బోయిన హానివచ్చు న
చ్చోనదియెట్లనం గొఱఁకు చూపుచు నొడ్డిన బోను మేలుగాఁ
బోనని కానకాసపడిపోవుచుఁ గూలదె కొక్కు భాస్కరా.

Bhaskara!
Trust a wicked man, draw near to him
and ruin follows.
When bait lies hidden within a trap,
the bandicoot, deceived, walks into its end.

31. కాని ప్రయోజనంబు సమకట్టదు తా భువి నెంత విద్యవాఁ
డైనను దొడ్డరాజు కొడుకైనను నదెట్లు? మహేశుపట్టి వి
ద్యానిధి సర్వవిద్యలకుఁ దానె గురుండు వినాయకుండుఁ దా
నేనుఁగు రీతినుండియు నదేమిటికాడఁడు పెండ్లి భాస్కరా.

Bhaskara!
Even if one is the son of a great king and is knowledgeable,
it may not suit him. How is this?
Vinayaka, the son of Mahesa, is a treasure of all learning;
yet, as he has the face of an elephant,
he could not get married.

32. కామిత వస్తుసంపదలు గల్గుఫలం బొరు లాసపడ్డచో
నేమియుఁబెట్టఁడేని సిరి యేటికి? నిష్ఫలమున్నఁ బోయినన్
బ్రామికపడ్డ లోకులకుఁ బండఁగ నేమది యెండిపోవఁగా
నేమిఫలంబు? చేఁదు విడదెన్నఁటికైన ముసిండి భాస్కరా.

Bhaskara!
If a man acquires desired wealth and keeps it for himself,
not giving to the needy,
what is its use?
It does not matter whether
the bitter Musini tree dries up or bears fruit.

33. కారణమైన కర్మములు కాక దిగంబడ వెన్ని గొందులం
దూఱిన నెంతవారలకుఁ దొల్లి పరీక్షితు శాపభీతుఁడై
వారిధినొప్పు నుప్పరిగపైఁ బదిలంబుగఁ డాగియుండినం
గ్రూరభుజంగదంతహతిఁ గూలఁడె లోకు లెఱుంగ భాస్కరా.

Bhaskara!
Even if one wishes to hide somewhere,
the past deeds of a person will bring about downfall.
In the past, Parikshit hid himself
in the upper portion of a house,
but he was killed by a cruel serpent.[9]

34. కులమున నక్కడక్కడ నకుంఠితధార్మికుఁడొక్కఁడొక్కడే
కలిగెడుఁగాక పెందఱుచు గల్గఁగనేరరు, చెట్టుచెట్టునన్
గలుగఁగ నేర్చునే గొడుగుకామలు చూడఁగ నాడనాడనిం
పలరఁగ నొక్కటొక్క టి నయంబునఁ జేకురుగాక భాస్కరా.

Bhaskara!
In a family, only one strong and virtuous person emerges;
this does not happen very often.
Umbrella-like stalks are found only in some trees—
is it possible to see such things in every tree?

35. క్రూరమనస్కులౌ పతులఁగొల్చి వసించిన మంచివారికిన్
వారి గుణంబె పట్టి చెడువర్తన వాటిలు; మాధురీ జలో
దారలు గౌతమీముఖమహానదు లంబుధిఁ గూడినంతనే
క్షారముఁ జెందవే మొదలి కట్టడలన్నియుఁ దప్పి భాస్కరా.

Bhaskara!
If kings with cruel minds are served,
even good people become corrupted.
Great rivers like Gautami, though sweet in water,
turn salty, losing their original taste
when they merge with the ocean.

36. గిట్టుట కేడఁ గట్టడ లిఖించిన నచ్చటఁగాని యొండుచోఁ
బుట్టదు చావు? జానువుల పున్కల నూడిచి కాశిఁ జావ గా
ల్గట్టిన శూద్రకున్ భ్రమలఁగప్పుచుఁ దద్విధి గుఱ్ఱమౌచు నా
పట్టునఁగొంచు మఱ్ఱికడ బ్రాణముదీసెగదయ్య భాస్కరా.

Bhaskara!
If fate decides the place of death,
death occurs only in that destined place.
Sudraka wished to die in the holy Kasi,
removed his kneecap, and stayed there.
But God created a horse that took him
to a distant place and killed him.[10]

37. ఘనబలసత్త్వ మచ్చుపడఁ గల్గిన వానికి హాని లేనిచోఁ
దనదగుసత్త్వమే చెఱుచుఁదన్ను; నదెట్లన; నీరు లావుగాఁ
గను వసియించినన్ చెఱువుకట్టకు సత్త్వము చాలకున్నచోఁ
గనుమలు పెట్టి నట్టనడిగంటి తెగంబడకున్నె? భాస్కరా.

Bhaskara!
If a person has great strength,
no harm comes to him from others;
his own strength harms him.
A tank filled to the brim with water
will burst, creating holes in its embankment,
even if the tank is strong.

38. ఘనుఁడగునట్టివాఁడు నిజకార్యసముద్ధరణార్థమై మహిం
బనివడి యల్పమానవుని బ్రార్థనచేయుట తప్పుగాదుగా,
యనఘతఁ గృష్ణజన్మమున నా వసుదేవుఁడు మీఁద టెత్తుగాఁ
గనుగొని గాలిగానికడ కాళ్ళకు మ్రొక్కఁడె నాఁడు భాస్కరా.

Bhaskara!
For a great man who wishes to accomplish his work,
pleading with a mean person is not a fault.
At the time of Krishna's birth,
as part of a plan, Vasudeva
caught hold of the legs of a donkey.[11]

39. ఘనుఁడొకవేళఁ గీడ్పడిన గ్రమ్మఱ నాతనిలేమి వాపఁగాఁ
గనుగొన నొక్క సత్ప్రభువుగాక నరాధము లోపరెందఱుం
బెనుఁ జెఱు వెండినట్టితఱిఁ బెల్లున మేఘుఁడుగాక నీటితో
దనుపఁ దుషారముల్ శతశతంబులు చాలునటయ్య భాస్కరా.

Bhaskara!
If a great man is ruined,
his poverty is relieved by a good king.
But many mean persons
never care for such a man.
If a large tank dries up,
it is filled by rain from a cloud, not by
hundreds of drops of snow.

40. చంద్రకళావతంసు కృపచాలనినాఁడు మహాత్ముఁడైనఁ దా
సాంద్రవిభూతిఁబాసి యొక జాతి విహీనుని గొల్చియుంటయో
గీంద్రనుతాంఘ్రి పద్మ మతిహీనత నొందుట కాదుగా హరి
శ్చంద్రుడు వీరబాహుని నిజంబుగఁ గొల్వడెనాఁడు భాస్కరా.

Bhaskara!
O God, whose lotus feet are worshipped by yogis!
If the grace of Siva is lacking,
even a great person loses all charm
and is compelled to serve a lowly person.
This is not foolishness.
In ancient times, Harischandra
served Virabahu—is it not true?[12]

41. చక్కదలంపగా విధివశంబున నల్పునిచేతనైనఁ దాఁ
జిక్కి యవస్థలం  బొరలుఁజెప్పగరాని మహాబలాఢ్యుఁడున్
మిక్కిలి సత్త్వసంపదల మీఱిన గంధగజంబు మావటీఁ
డెక్కియదల్చి కొట్టి కుదియించిన నుండదె యోర్చి భాస్కరా.

Bhaskara!
Even a man of great strength
may suffer at the hands of a mean fellow
because of fate.
Even the noblest elephant, in all its might,
endures the harsh words
and the blows of its driver.

42. చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరుమెచ్చ రెచ్చటం
బదునుగ మంచికూర నలపాకము చేసిననైన నందు నిం
పొదవెడు నుప్పులేక రుచిపుట్టఁగ నేర్చునటయ్య భాస్కరా.

Bhaskara!
Even if one possesses vast learning,
if it lacks aesthetic taste,
that learning is of no value.
No wise person appreciates such knowledge.
Even a well-prepared dish without salt—
how can it be tasty?

43. చాలఁ బవిత్రవంశమున సంజనితుండగునేని యెట్టి దు
శ్శీలునినైనఁ దత్కుల విశేషముచే నొక పుణ్యుఁ డెంతయుం
దాలిమి నుద్ధరించును; సుధానిధిఁ బుట్టఁగఁగాదె శంభుఁడా
హాలహలానలంబు గళమందు ధరించుట పూని భాస్కరా.

Bhaskara!
Even a man of bad character, though born in a sacred lineage,
may be elevated by a virtuous person
because of his noble birth.
The deadly poison that emerged from the Ocean of Milk
was taken by Siva
and held in his throat.[13]

44. చేరి బలాధికుండెఱిఁగి చెప్పిన కార్యము చేయకుండినన్
బారము ముట్టలేఁడొక నెపంబునఁ దాఁజెడు నెట్టి ధన్యుఁడున్
బోరక పాండుపుత్త్రులకు భూస్థలిభాగము పెట్టమన్న కం
సారిని గాకుచేసి చెడఁడాయెనె కౌరవభర్త భాస్కరా.

Bhaskara!
When a strong and wise man offers advice,
one who ignores it will perish.
When Krishna suggested granting land to the Pandavas,
Duryodhana refused
and brought ruin upon himself.[14]

45. చేసిన దుష్టచేష్ట నది చెప్పక నేర్పునఁగప్పిపుచ్చి తా
మూసినయంతటన్ బయలుముట్టక యుండదదెట్లు రాగిపై
బూసిన బంగరుం జెదరిపోవఁగడంగిన నాఁడు నాటికిన్
దాసినరాగి గానఁబడదా జనులెల్ల రెఱుంగ భాస్కరా.

Bhaskara!
Even if a bad deed is skillfully concealed,
it will one day be revealed.
When copper is coated with gold,
its true nature eventually becomes visible to all.

46. తగిలి మదంబుచే నెదిరిఁదన్ను నెఱుంగక దొడ్డవారితోఁ
బగఁగొని పోరుటెల్ల నతిపామరుఁడై చెడు టింతెకాక తా
నెగడి జయింపనేరఁడది నిక్కము తప్పదు; ధాత్రిలోపలన్
దెగి యొకకొండతోఁ దగరు ఢీకొని తాఁకిననేమి? భాస్కరా.

Bhaskara!
Fighting with a rival without knowing his strength
yields no result.
He will never win; this is true.
Is there any use if a ram boldly strikes a hill on earth?

47. తడవఁగరాదు దుష్టగుణుఁదత్త్వమెఱుంగక యెవ్వరైన నా
చెడుగుణమిట్లు వల్వదని చెప్పిన గ్రక్కునఁ గోపచిత్తుఁడై
కడుఁదెగఁజూచుఁగా మఱుఁగఁగాఁగిన తైలము నీటిబొట్టుపై
బడునెడ నాక్షణం బెగసి భగ్గున మండకయున్నె భాస్కరా.

Bhaskara!
It is better not to have contact with a wicked person without knowing his nature.
If you try to advise him, he will get offended and cause harm.
If boiling oil falls on a drop of water, it blazes fiercely.

48. తనకు ఫలంబులేదని యెదం దలఁపోయడు కీర్తిగోరు నా
ఘనగుణశాలి లోకహిత కార్యము మిక్కిలి భారమైన మే
లనుకొని పూను శేషుఁడు సహస్రముఖంబుల గాలిఁగ్రోలి తా
ననిశము మోవఁడేమటి మహాభరమైన ధరిత్రి భాస్కరా.

Bhaskara!
One who seeks fame does not care for profits.
He will do something that benefits people.
Adisesha inhales air with his thousand hoods
and always carries the heavy weight of the earth,
though he does not gain any benefit from it.

49. తనకు నదృష్టరేఖ విశదంబుగఁ గల్గినఁగాని లేనిచో
జనులకు నెయ్యడన్ బరుల సంపదవల్ల ఫలంబులేదుగా
కనుగవ లెస్సగాఁ దెలివి గల్గినవారికిఁగాక గ్రుడ్డికిన్
కనపడునెట్లు వెన్నెలలుగాయఁగ నందొకరూపు భాస్కరా.

Bhaskara!
If anyone is not fortunate,
there is no benefit in others having wealth.
How can a man without eyesight see the moonlight?
It is possible only for those who have eyes to see.

50. తాలిమితోడఁ గూరిమిఁ గృతఘ్నునకెయ్యెడనుత్తమోత్తముల్
మేలొనరించినన్ గుణము మిక్కిలి కీడగుఁ బాముపిల్లకున్
బాలిడి పెంచినన్విషము పాయఁగనేర్చునె దానికోరలం
జాలఁగ నంతకంతకొకచాయను హెచ్చునుగాక భాస్కరా.

Bhaskara!
If a great man does good to an ungrateful person
with so much patience,
the goodness leads to harm.
If a baby snake is fostered by giving it milk,
does it lose the poison in its fangs?

51. తాలిమితోడుతం దగవు తప్పక నేర్పరి, యెప్పుదప్పులం
బాలనసేయుఁగాకట నుపాయవిహీనుఁడు సేయనేర్చునే?
పాలును నీరు నేఱుపఱుపంగ మరాళ మెఱుంగుగాక మా
ర్జాల మెఱుంగునే తదురుచారురసజ్ఞతఁబూన భాస్కరా.

Bhaskara!
A wise man follows right and wrong with patience;
he does not transgress uprightness.
Can a man having no skill perform it?
The Hamsa bird separates milk and water—
is it possible for a cat to do it with ability?

52. తెలియని కార్యమెల్లఁ గడతేర్చుటకొక్కవివేకిఁ జేకొనన్
వలయునటైన దిద్దుకొనవచ్చు బ్రయోజనమాంద్య మేమియుం
గలుగదు ఫాలమందుఁ దిలకంబిడునప్పుడు చేతనద్దమున్
గలిగిన జక్కఁ జేసికొనుఁగాదె నరుండది చూచి భాస్కరా.

Bhaskara!
If anyone undertakes some unknown task,
he can take the help of a wise man and fulfill his wish.
If anyone wants to have a *tilak* on the forehead,
a mirror is needed to apply it correctly.[15]

53. దక్షుఁడు లేనియింటికిఁ బదార్థము వేళొక చోటనుండి వే
లక్షలు వచ్చుచుండినఁ బలాయనమై చనుఁ గల్లగాదు ప్ర
త్యక్షము వాఁగులున్ వఱదలన్నియు వచ్చిన నీరు నిల్చునే
యక్షయమైన గండి తెగినట్టి తటాకములోన భాస్కరా.

Bhaskara!
If a man of capability is not in the house,
even if a hundred thousand things arrive,
they disappear in no time; this is true.
If floodwater fills a tank with a breach,
how can the water remain in the tank?

54. దానపరోపకార గుణధన్యత చిత్తములోన నెప్పుడున్
లేని వివేకశూన్యునకు లేములు వచ్చినవేళ, సంపదల్
పూనినవేళ, నొక్కసరిపోలును జీకున కర్ధరాత్రియం
దైన నదేమి పట్టపగలైన నదేమియు లేదు భాస్కరా.

Bhaskara!
If an unwise man, having no intention of charity,
gains money or loses it,
there is no use, as he remains the same.
What is the difference for a blind man
whether it is midnight or midday?

55. దానము సేయఁ గోరిన వదాన్యు కీయఁగ శక్తిలేనిచో
నైనఁ బరోపకారమునకై యొక దిక్కునఁ దెచ్చియైన నీ
బూనును మేఘుఁడంబుధికిబోయి జలంబులదెచ్చి యీయఁడే
వాన సమస్త జీవులకు వాంఛిత మింపెసలార భాస్కరా.

Bhaskara!
If a charitable person wants to donate,
he does so even if he has no capacity.
He will do it by borrowing from somewhere.
The cloud goes to the ocean to bring water
and gives it to the needy people.

56. దానము సేయనేరని యధార్మికు సంపదయుండి యుండియున్
దానె పలాయనంబగుట తథ్యము; బూరుగు మ్రానుగాచినన్
దానిఫలంబు లూరక వృథాపడిపోవవె యెండి గాలిచే
గానలలోన నేమిటికిఁగాక యభోజ్యములౌట భాస్కరా.

Bhaskara!
A man who is not interested in charity
will lose all his wealth in no time.
The fruits of the silk-cotton tree become useless
as the cotton is blown away by the wind.

57. నడవక చిక్కి లేమియగునాఁడు నిజోదరపోషణార్థమై
యడగిభుజించుటల్ నరులకారయ వ్యంగ్యముకాదు పాండవుల్
గడుబలశాలు లేవురు నఖండవిభూతిఁ దొలంగి భైక్ష్యముల్
గుడువరె యేకచక్రపురిఁగుంతియు దారొకచోట భాస్కరా.

Bhaskara!
When one becomes poor and is not able to sustain oneself,
it is not a fault if one begs for food.
Even the five Pandavas, when they lost their lustre,
lived by alms along with Kunti at Ekachakrapuri.[16]

58. నుడువులనేర్పు చాలని మనుష్యుఁ డెఱుంగక తప్పనాడినం
గడుఁగృపతోఁ జెలంగుదురుగాని యదల్పరు తజ్ఞు లెల్లఁద
ప్పడుగులు వెట్టుచున్నడుచునప్పుడు బాలుని ముద్దుసేయగా
దొడగుడు రింతెకాని పడద్రోయుదురే యెవరైన భాస్కరా.

Bhaskara!
If a man has no ability to speak skillfully,
a wise man shows compassion and does not rebuke him.
If a child goes in the wrong way,
the child will be caressed and not punished.

59. నేరిచి బుద్ధిమంతుఁ డతినీతివివేకము దెల్పినం జెడం
గారణమున్న వాని కది కైకొనఁగూడదు నిక్కమే దురా
చారుఁడు రావణాసురుఁడసహ్యమునొందఁడె చేటుకాలముం
జేరువయైననాఁడు నిరసించి విభీషణుబుద్ధి భాస్కరా.

Bhaskara!
If a wise man enlightens a person who is on the wrong path,
it is not taken properly, as that person wishes to ruin himself.
Ravana, a man of wicked deeds,
did not heed the advice of Vibhishana,
as calamity was chasing him.

60. నొగలినవేళ నెంతటిఘనుండును దన్నొకరొక్క నేర్పుతో
నగుపడి ప్రోదిసేయక తనంతట బల్మికిరాఁడు నిక్కమే
జగమున నగ్నియైన గడు సన్నగిలంబడియున్న నింధనం
బెగయఁగఁ ద్రోచి యూదక మఱెట్లు రవుల్కొననేర్చు భాస్కరా

Bhaskara!
However great one may be,
when he becomes poor,
he gains strength only with the help of others.
Even fire, when it becomes weak,
must be fed with firewood and
blown upon to make it flare up.

61. పండితులైనవారు దిగువం దగనుండఁగ నల్పుడొక్కఁడు
ద్దండతఁ బీఠమెక్కిన బుధప్రకరంబున కేమియెగ్గగున్
గొండొక కోఁతి చెట్టు కొనకొమ్మలనుండగఁ గ్రింద గండభే
రుండ మదేభసింహ నికురుంబములుండవె? చేరి భాస్కరా.

Bhaskara!
If learned men are in a low position,
it does not harm them,
even if a mean fellow rises to a high position.
When a monkey is on the top of a tree,
will not Gandabherunda, the rutting elephant,
and the lion stand beneath the tree in groups?[17]

62. పట్టుగ నిక్కుచున్ మదముబట్టి మహాత్ములఁ దూలనాడినం
బట్టిన కార్యముల్ చెడును బ్రాణముబోవు నిరర్థదోషముల్
పుట్టు; మహేశుఁగాదని కుబుద్ధినొనర్చిన యజ్ఞతంత్రముల్
ముట్టకపోయి దక్షునికి మోసమువచ్చెఁ గదయ్య భాస్కరా.

Bhaskara!
If anyone shows arrogance and abuses great men,
he will ruin everything and lose his life.
Unnecessary troubles arise.
When Daksha insulted Shiva and arranged a sacrifice,
it led to his catastrophe.[18]

63. పరహితమైన కార్య మతిభారముతోడిదియైనఁ బూను స
త్పురుషులు లోకములొప్పగడఁ బూర్వము నందొక ఱాల వర్ష
మున్ కురియఁగ జొచ్చినన్ గదిసి గొబ్బున గోజనరక్షణార్థమై
గిరినొక కేలనెత్తెనఁట కృష్ణుఁడు ఛత్రముభాతి భాస్కరా.

Bhaskara!
If one wishes to help others,
one undertakes even difficult tasks
and wins the admiration of the people.
In days of old, when stones rained from the sky,
Krishna lifted a mountain on a single finger
like an umbrella to shelter the cattle and the people.

64. పలుచని హీన మానవుఁడు పాటిదలంపక నిష్ఠురోక్తులం
బలుకుచునుండుఁగాని మతిభాసురుఁడై సుగుణప్రపూర్ణుఁడ
ప్పలుకులఁబల్కఁబోవడు నిబద్ధిగ; నెట్లన వెల్తికుండ దాఁ
దొలఁకుచునుండుగాని మఱి తొల్కునె నిండుఘటంబు భాస్కరా.

Bhaskara!
A mean fellow speaks harsh words,
but a man of merit does not speak such words.
A pot partly filled with water shakes,
but a pot completely filled with water does not shake.

65. పలుమఱు సజ్జనుండు ప్రియభాషలపల్కుc గఠోరవాక్యముల్
పలుకcడొకానొకప్పుడవి పల్కిన గీడునుగాదు నిక్కమే
చలువకువచ్చి మేఘుc డొకజాడను దా వడగండ్ల రాల్చినన్
శిలలగునెట్లు వేగిరమె శీతల నీరముగాక భాస్కరా.

Bhaskara!
A good man speaks only good words repeatedly.
He does not speak harsh words.
Even if he speaks harshly on occasion, it is not harmful.
Even if a cloud comes coolly and pours hailstones,
those stones melt into cool water very soon.

66. పాపపుఁద్రోవవాని కొకపట్టున మేను వికాస మొందినన్
లోపల దుర్గుణంబె ప్రబలుంగద నమ్మఁగఁగూడ దాతనిన్
బాపటకాయకున్ నునుపుపై పయిఁగల్గినఁ గల్గుగాక యే
రూపున దానిలోఁగల విరుద్ధపుఁజేదు నశించు భాస్కరా.

Bhaskara!
A sinner with a shining body will have a bad character within;
he is not to be believed.
A wild bitter melon is smooth outside,
but how can the bitterness inside perish?

67. పూనిన భాగ్యరేఖ చెడిపోయినపిమ్మట నెట్టి మానవుం
డైనను వానినెవ్వరుఁ బ్రియంబునఁ బల్కరు పిల్వరెచ్చటం
దానిదియెట్లొకో యనిన తథ్యము పుష్పము వాడి వాసనా
హీనతనొందియున్న యెడనెవ్వరు ముట్టుదురయ్య భాస్కరా.

Bhaskara!
If anyone is unfortunate,
no one likes to interact with him,
irrespective of his nature.
When a flower withers and loses its fragrance,
no one likes to touch it.

68. పూరిత సద్గుణంబుగల పుణ్యునకించుక రూపసంపదల్
దూరములైన వానియెడ దొడ్డగఁజూతురు బుద్ధిమంతు లె
ట్లూరయ గొగ్గులైన మఱి యందుల మాధురిఁ జూచి కాదె ఖ
ర్జూర ఫలంబులం బ్రియము చొప్పడ లోకులుగొంట భాస్కరా.

Bhaskara!
Even if a meritorious person of good character
looks ugly in physical appearance,
wise men hold him in high esteem.
Even if dates have many wrinkles,
people buy them because they are very sweet.

69. ప్రేమనుగూర్చి యల్పునకుఁ బెద్దతనంబును దొడ్డవానికిం
దామతి తుచ్ఛపుంబని నెదం బరికింపక యీయరాదుగా
వామకరంబుతోడఁ గుడువం గుడిచేత నపానమార్గముం
దోమఁగవచ్చునే మిగులఁ దోచని చేతలుగాక భాస్కరా.

Bhaskara!
Giving a high position to a low-profile person
and a mean position to a high-profile person is not fair.
Eating with the left hand and
cleaning the anus with the right hand
is not proper. Does it make any sense?

70. ఫలమతి సూక్ష్మమైనను నృపాలుఁడు మంచి గుణాఢ్యుఁడైనచో
నెలమి వివేకులాతని కపేక్షయొనర్తు, రదెట్లు చంద్రికా
విలసనమైనఁ దామనుభవింపఁ జకోరము లాసఁ జేరవే
చలువగలట్టివాఁడగుటఁ జందురు నెంతయుగోరి భాస్కరా.

Bhaskara!
If the king is meritorious,
even if the benefits are limited,
wise men desire to serve such a king.
Whatever may be the shining nature of moonlight,
chakora birds desire to enjoy its coolness.

71. బంధుర సద్గుణాఢ్యుఁ డొకపట్టున లంపటనొందియైన దు
స్సంధిఁ దలంప దన్యులకుఁ జాల హితంబొనరించుగాక శ్రీ
గంధపుఁ జెక్క రాగిలుచుఁగాదె శరీరుల కుత్సవార్థమై
గంధము లాత్మఁబుట్టఁ దఱుఁగంబడి యుండుటలెల్ల భాస్కరా

Bhaskara!
One who shines with merits helps others
even while facing difficulties.
He will not entertain any evil thoughts.
A piece of sandalwood emits fragrance while losing its shape
only to make human beings happy.

72. బలముదొలంగుకాలమునఁ బ్రాభవసంపద లెంత ధన్యుఁడున్
నిలుపుకొనంగ నోఁపడది నిశ్చయ మర్జునుఁడీశ్వరాదులం
గెలిచినవాఁడు బోయలకు గీడ్పడి చూచుచుఁ గృష్ణభార్యలం
బలువుర నీయఁడే నిలువఁబట్ట సమర్థుఁడుగాక భాస్కరా.

Bhaskara!
Even a fortunate man, while losing strength,
cannot retain his grandeur; this is certain.
Arjuna, who conquered Siva and others,
could not stop the hunter men
when they carried away the wives of Sri Krishna,
and he failed to show his prowess.[19]

73. బలయుతుఁడైన వేళ నిజబంధుఁడు తోడ్పడుగాని యాతఁడే
బలము తొలంగెనేని తనపాలిట శత్రువదెట్లు పూర్ణుఁడై
జ్వలనుఁడు కానఁగాల్చుతఱి సఖ్యముఁజూపును వాయుదేవుఁడా
బలియుఁడు సూక్ష్మదీపమగుపట్టున నార్పదె గాలి భాస్కరా

Bhaskara!
If one is strong, relatives help him.
When he loses strength, the same people become foes.
When fire breaks out in a forest, the wind assists it;
if it is a small lamp, the same wind extinguishes it.

74. బల్లిదుఁడైన సత్ప్రభువు పాయకయుండినఁగాని రచ్చలోఁ
జిల్లరవారు నూఱుగురు సేరినఁ దేజము గల్గదెయ్యడన్
జల్లని చందురుండెడసి సన్నపుఁ జుక్కలు కోటియున్న రం
జిల్లునె వెన్నెలల్ జగము చీఁకటులన్నియుఁ బాయ భాస్కరా

Bhaskara!
Even if there are one hundred useless persons in an assembly
It does not shine if a strong and good king makes his presence.
Even if there are ten million stars
there will not be moonlight to dispel darkness
if there is no moon present there.

75. భుజబలశౌర్యవంతులగు పుత్రులఁ గాంచినవారికెయ్యడన్
నిజహృదయేప్సితార్థములు నిక్కము చేకుఱుఁ గుంతిదేవికిన్
విజయబలాఢ్యుఁడర్జునుఁడు  వీరపరాక్రమమొప్ప దేవతా
గజమును దెచ్చి తల్లి వ్రతకార్యము దీర్చఁడె తొల్లి భాస్కరా.

Bhaskara!
If anyone gives birth to mighty sons
he would fulfill his wishes, it is true
The victorious Arjuna showed his strength
Brought the divine elephant and fulfilled
The ceremonial wish of his mother, Kunti.[20]

76. భూనుతులైన దేవతలు పూర్వము కొందఱు వావివర్తనల్
మాని చరింపరోయనుచు మానవులట్ల చరింపఁబోల దం
భోనిదులన్నియుం దనదుపుక్కిటబట్టె అగస్త్యుడంచు నా
పూనికకెవ్వడోపునది పూర్వమహత్త్వము సుమ్ము భాస్కరా

Bhaskara!
The celestial beings praised by the people
might have performed extraordinary deeds
Human beings should not follow them.
Agasthya held all oceans inside his cheek.
That was greatness of the ascetic.
Others cannot do the same feat.[21]

77. భూపతికాత్మబుద్ధి మదిబుట్టనిచోటఁ బ్రధానులెంత ప్ర
జ్ఞాపరిపూర్ణులైనఁ గొనసాగదు కార్యము కార్యదక్షులై
యోపిన ద్రోణ భీష్మకృపయోధు లనేకులు కూడి కౌరవ
క్ష్మాపతి కార్యమేమయిన జాలిరె చేయఁగవారు భాస్కరా.

Bhaskara!
If a king does not have the will to decide
No use in having clever ministers.
As there were efficient people like
Drona, Bheeshma, Kripa and other warriors
could not associate in the deeds of Kaurava king.[22]

78. భూరిబలాఢ్యుఁడైనఁ దలపోయక విక్రమశక్తిచే నహం
కారమునొందుటల్ తగవుగా దతఁడొక్కెడ మోసపోవునా
వీరవరేణ్యుఁడర్జునుఁడు వింటికి నేనధికుండ నంచుఁ దా
నూరక వింటినెక్కిడఁగ నోపఁడు కృష్ణుఁడు లేమి భాస్కరా.

Bhaskara!
Even a man of great strength
Should not be egoistic of his valour
It is not fair to get carried away like this,
A great warrior Arjuna could not even
brace the bow in the absence of Krishna.[23]

79. భ్రష్టున కర్థవంతులగు బాంధవులెందఱు కల్గినన్ నిజా
దృష్టము లేదు గావున దరిద్రతఁబాపఁగ లేరు; సత్కృపా
దృష్టిని నిల్పి లోకుల కతి స్థిర సంపదలిచ్చు లక్ష్మి యా
జెష్ట కదేటికిం గలుగఁజేయదు తోడనె పుట్టి భాస్కరా.

Bhaskara!
Useless fellows may have any number of wealthy relatives.
They still remain in poverty, as they are not fortunate.
Lakshmi, who compassionately gives wealth to people, gives nothing to her own sister, Jyesthadevi.[24]

80. మది దను నాసపడ్డయెడ మంచి గుణోన్నతుఁడెట్టి హీనునిన్
వదలఁడు మేలుపట్టున నవశ్యము మున్నుగ నాదరించుగా
త్రిదశవిమానమధ్యమునఁదెచ్చి కృపామతిసారమేయముల్
మొదలనిండె ధర్మజుఁడుమూఁగిసురావళిచూడ భాస్కరా.

Bhaskara!
A man of merit will not abandon anyone who takes refuge in him,
even if he is a mean fellow.
Dharmaraja brought a dog into a divine sky-chariot while the deities watched him.[25]

81. మాటలకోర్వజాలఁ డభిమాన సమగ్రుఁడు ప్రాణహానియౌ
చోటులనైనఁ దానెదురు చూచుచునుండుఁ గొలంకులోపల
న్నీట మునిగినప్పు డతినీచములాడిన రాజరాజు పో
రాట మొనర్చి నేలఁబడడాయెనె భీముని చేత భాస్కరా.

Bhaskara!
One with self-respect cannot tolerate others' insulting words,
even when it leads to death.
When Duryodhana was under water,
hearing harsh words, he came out, fought,
and died at the hands of Bhima.[26]

82. మానవనాథుఁ డాత్మరిపు మర్మ మెఱింగినవాని నేలినం
గాని జయింపలే డరులఁ గార్ముకదక్షుఁడు రామభద్రుఁడా
దానవనాయకున్ గెలువఁ దానెటులోపుఁ దదీయ నాభికా
స్థానసుధన్విభీషణుఁడు తార్కొని చెప్పకయున్న భాస్కరా.

Bhaskara!
A king cannot conquer his foes
unless he knows their secrets.
Rama, an expert in archery,
could defeat the demon Ravana
only when Vibhishana revealed
the secret of his brother's navel.[27]

83. మానవుఁడాత్మకిష్టమగు మంచి ప్రయోజన మాచరించుచోఁ
గానక యల్పుఁడొక్కడదిగాదని పల్కిన వాని పల్కుకై
మానఁగ జూడఁ డాపని సమంచింత భోజనవేళ నీగఁ కా
లూనిన వంటకంబు దినకుండఁగ నేర్పగునోటు భాస్కరా.

Bhaskara!
When someone is engaged in good work,
a mean fellow may oppose it,
but the useful work does not stop.
When a person is having a good meal,
does he stop eating if a fly sits on the food?

84. మానిని చెప్పునట్లెఱుకమాలినవాఁ డటుచేసినన్ మహా
హానిఘటించు నే ఘనునికైన నసంశయ ముర్విపైఁగృపా
హీనత బల్కినన్ దశరథేశ్వరుఁ డంగనమాటకై గుణాం
భోనిధి రాముఁ బాసి చనిపోవఁడె శోకముతోడ భాస్కరా.

Bhaskara!
If a senseless man follows his wife's words,
he will surely ruin himself.
As Dasaratha listened to his wife,
he was separated from his son Rama
and died of grief.

85. మునుపొనరించు పాతకమమోఘము జీవులకెల్ల బూని యా
వెనుకటిజన్మమం దనుభవింపక తీఱదు, రాఘవుండు వా
లిని బడవేసి తామగుడలీల యదూద్భవుఁడై కిరాతుచే
వినిశిత బాణపాతమున వీడ్కొనఁడే తన మేను భాస్కరా.

Bhaskara!
Unrighteous deeds committed in a previous birth
make one suffer in the next birth.
Raghava killed Vali
and was later born as Krishna,
who was killed by a hunter's arrow.

86. రాకొమరుల్ రసజ్ఞునిఁ దిరంబుగ మన్నన నుంచినట్లు భూ
లోకమునందు మూఢుఁ దమలోపలనుంపరు, నిక్కమేకదా
చేకొని ముద్దుగాఁ జదువు చిల్కను బెంతురుగాక పెంతురే
కాకము నెవ్వరైన శుభకారణ సన్ముని సేవ్య భాస్కరా.

Bhaskara!
Princes respect those with aesthetic sense
and do not give refuge to fools.
People prefer a speaking parrot as a pet,
not a crow.

87. లోకములోన దుర్జనుల లోఁతు లెఱుంగక చేయరాదు సు
శ్లోకుఁడు జేరినం గవయఁ జూతురు చేయుదు రెక్కసక్కెముల్
కోకిలఁగన్నచోట గుమిగూడి యసహ్యపు గూఁతలార్చుచుం
గాకులు తన్నవే తఱిమి కాయము తల్లడమంద భాస్కరా.

Bhaskara!
A man of good character
should not associate with wicked persons.
They will mock him and oppose him.
When crows gather and make harsh sounds,
they chase away a cuckoo.

88. లోన దృఢంబుగాని పెనులోభిని నమ్మి యసాధ్యకార్యముల్
గానక పూనునే నతఁడు గ్రక్కునఁ గూలును నోటి పుట్టిపై
మానవుఁడెక్కిపోవ నొక మాటు పుటుక్కున ముంపకుండునే
తానొకలోఁతునం గెడసి దానిఁ దరింపగలేక భాస్కరా.

Bhaskara!
One should not attempt impossible deeds
by trusting a weak-minded, greedy man.
It leads to disaster.
An old wicker boat cannot carry
a man safely in deep waters.

89. వంచన యింతలేక యెటువంటి మహాత్ముల నాశ్రయించినం
గొంచెమె కాని మేలు సమగూడ దదృష్టము లేనివారికిన్
సంచితబుద్ధి బ్రహ్మననిశంబును వీఁపున మోఁచునట్టి రా
యంచకుఁ దమ్మితూండ్లుదిననాయెగదా ఫలమేమి భాస్కరా

Bhaskara!
If someone is unfortunate,
he gains nothing even if he serves a great man
sincerely.
The royal Hamsa bird carries Brahma
but gains nothing and feeds only on lotus stalks.

90. వట్టుచుఁ దండ్రి యత్యధమవర్తనుఁడైనను గాని వానికిం
బుట్టిన పుత్రకుండు తన పుణ్యవశంబున దొడ్డ ధన్యుఁడౌ
నెట్టన మఱ్ఱివిత్తు మునుపెంతయుఁ గొంచెము దానఁబుట్టు నా
చెట్టు మహోన్నతత్వమును జెందదె శాఖలు నిండి భాస్కరా

Bhaskara!
Even if a father is of bad character,
a son can become fortunate through merit.
A tiny banyan seed grows into a huge tree
full of branches.

91. వలనుగఁ గానలందు బ్రతివర్షమునన్ బులి నాలుగైదు పి
ల్లలఁ గను దూడనొక్కటినిలంగను ధేనువు రెండుమూడునేఁ
డులకటులైన బెబ్బులి కుటుంబము లల్పములాయె నాలమం
దలుగడువృద్ధిఁ జెంద వె యధర్మము ధర్మము దెల్ప భాస్కరా

Bhaskara!
A tiger gives birth to several cubs every year,
while a cow gives birth to only one calf.
Yet, over time, tiger families diminish,
while cow families flourish.
This shows the power of righteousness.

92. వలవదు క్రూర సంగతి యవశ్య మొకప్పుడు సేయఁబడ్డచోఁ
గొలఁదియెగాక యెక్కువలుగూడవు, తమ్ములపాకులోపలం
గలసిన సున్న మించుకయకాక మఱించుక యెక్కువైనచో
నలుగడఁ జుఱ్ఱుజుఱ్ఱుమని నాలుక పొక్కకయున్నె భాస్కరా

Bhaskara!
Association with cruel people is not advisable.
If it is unavoidable, it should be kept to a minimum.
Slaked lime must be used carefully;
when used excessively with betel leaves,
it causes blisters on the tongue.

93. వానికి విద్యచేత సిరివచ్చెనటంచును విద్య నేర్వఁగాఁ
బూనినఁ బూనుగాక తన పుణ్యము చాలక భాగ్యరేఖకుం
బూనఁగ నెవ్వఁడోపు; సరిపో చెవి పెంచునుగా కదృష్టతా
హీనుఁడు కర్ణభూషణము లెట్లు గడింపఁగనోపు? భాస్కరా.

Bhaskara!
If wealth comes only through learning,
how can anyone succeed without fortune?
One may try to grow ears,
but can one thereby obtain ear ornaments?

94. సంతత పుణ్యశాలి నొకజాడను సంపద వాసిపోయి తా
నంతటఁబోక నెట్టుకొని యప్పటియట్లు వసించియుండు మా
సాంతమునందుఁ జందురుని నన్ని కళల్ పెడఁబాసిబోయినం
గాంతి వహింపఁడోటు? తిరుగంబడి దేహమునిండ భాస్కరా.

Bhaskara!
If a meritorious person loses his wealth,
he can regain his former glory in due course.
The moon loses all its light on the new-moon day.
As it offers its day-by-day light to the deities,
it regains all its glory on the full-moon day.

95. సకలజన ప్రియత్వము నిజంబుగఁ గల్గినపుణ్యశాలి కొ
క్కొ కయెడ నాపదైనఁ దడవుండదు వేగమె పాసిపోవుగా
యకలుషమూర్తియైన యమృతాంశుఁడు రాహువు తన్ను
మ్రింగినన్
టకటకమానియుండఁడె? దృఢస్థితి నెప్పటియట్ల భాస్కరా.

Bhaskara!
A meritorious person who is highly respected
may sometimes face difficulties,
but they soon pass away.
The blemishless moon may be swallowed by Rahu,
yet it regains its original form very soon.[28]

96. సన్నుత కార్యదక్షు డొకచాయ నిజప్రభ యప్రకాశమై
యున్నపుడైన లోకులకు నొండొక మేలొనరించు సత్యసం
పన్నుఁడు భీముఁడాద్విజుల ప్రాణముఁకావఁడె యేక చక్రమం
దెన్నికగా బకాసురుని నేపున రూపడఁగించి భాస్కరా.

Bhaskara!
An able person may sometimes lose his glory,
but he does not hesitate to help others.
The mighty Bhima killed Bakasura
in Ekachakrapura and rescued
the lives of Brahmins.[29]

97. సరసగుణప్రపూర్ణునకు సన్నపు దుర్గుణ మొక్క వేళయం
దొరసిన నిట్లు నీకుఁ దగునోయని చెప్పిన మాననేర్చుగా
బురద యొకించుకంత తముబొందినవేళల జిల్లవిత్తుపై
నొరసిన నిర్మలత్వమున నుండవె నీరములెల్ల భాస్కరా.

Bhaskara!
One who has pleasing manners
may possess a bad quality,
but he listens to the advice of a friend
and changes his attitude.
Muddy water becomes clear
when *jilla* seed is used.

98. సరసదయాగుణంబుగలజాణమహిం గడునొచ్చియుండియుం
దఱచుగ వానికాసబడి డాయఁగవత్తురు లోకులెట్లనం
జెఱకురసంబు గానుగను జిప్పిలిపోయినమీఁదఁ బిప్పియై
ధరఁబడియున్నఁ జేరవె ముదంబునఁజీమలు పెక్కు భాస్కరా

Bhaskara!
A clever person with a compassionate nature
will have people approaching him with affection,
even when he is in distress.
When sugarcane is crushed and thrown on the ground,
ants gather around the pulp.

99. సారవివేకవర్తనల సన్నుతికెక్కిన వారిలోపలం
జేరినయంత మూఢులకుఁ జేపడ దానడ; యెట్టులన్నఁ గా
సారములోన హంసముల సంగతినుండెడి కొంగపిట్టకే
తీరున గల్గ నేర్చును దదీయగతుల్ దలపోయ భాస్కరా.

Bhaskara!
In the company of well-known and wise people,
a fool cannot learn good manners merely by
association.
A crane may live in the same lake as a Hamsa,
but how can the crane learn
to walk like the Hamsa?

100. స్థానము తప్పివచ్చునెడఁ దానెటువంటి బలాఢ్యుడున్ నిజ
స్థానికుఁడైన యల్పుని కతంబుననైనను మోసపోవుగా
కానలలోపలన్ వెడలి గంధగజం బొకనాఁడు నీటిలోఁ
గానక చొచ్చినన్ మొసలికాటున లోఁబడదోటు భాస్కరా.

Bhaskara!
Even a strong man, after leaving his own place,
may face trouble from an inferior person.
The mighty elephant, after coming out of the forest,
entered the water
and was seized by a crocodile.

101. సిరిగలవాని కెయ్యెడలఁ జేసిన మేలది నిష్ఫలంబగున్
నెఱిగుఱిరాదు పేదలకు నేర్చునఁజేసిన సత్ఫలంబగున్
వఱపునవచ్చి మేఘుఁ డొకవర్షము వాడిన చేలమీఁదటం
గురిసినఁగాక యంబుధుల గుర్వఁగ నేమిఫలంబు భాస్కరా

Bhaskara!
Helping a rich person is of little use;
helping a poor person is truly beneficial.
If a cloud rains over the sea,
its water is wasted.
If it rains on a dry field,
it brings benefit.

## Notes

1. This reflects the mindset of pre-modern poets toward women in general. It is reminiscent of Shakespeare's words in *Hamlet*: *"Frailty, thy name is woman!"* The story of Sarangadhara is a popular ballad in Telugu and Kannada. Chitrangi, the stepmother of Sarangadhara, attempts to seduce her stepson. When he rejects her lust, she falsely accuses him before her aged husband, leading to Sarangadhara's cruel punishment.

2. This is a story from the *Bhagavatam*, where Krishna's childhood friend offered him wilted, parched, flattened rice and, in return, received great wealth.

3. This refers to the story of the *Ramayana*, where Anjaneya and others helped Rama cross the ocean to reach Ravana's Lanka.

4. This is a story from the *Bhagavata*, where Hiranyakasipu tortures his son Prahlada, who was a devotee of Vishnu, and is ultimately killed by Narasimha.

5. According to a poetic convention, an imaginary bird, the chakora, drinks moonlight.

6. This refers to a story in Indian mythology where gods and demons churned the Milk Ocean, and many things appeared

as a result of the churning. Vishnu was fortunate to obtain Lakshmi and the Kaustubha gem.

7. In the story of the churning of the Milky Ocean, the demons participated and toiled but were not given the nectar that appeared after the churning.

8. This is an episode in the *Virata Parva* of the *Mahabharata*, where the Kauravas seize cows, and Arjuna recovers them by defeating the Kauravas.

9. In Mahabharata, Parikshit was cursed by an ascetic that he would be killed by a serpent. Parikshit tries to escape by staying in the upper portion of a house made for the purpose in sea waters. But, he was killed by a serpent at last.

10. It refers to a story of Sudraka who wished to die in Kasi but the fate decided that he should die elsewhere.

11. This is a famous incident from the Bhagavata. At the time of Krishna’s birth, his father, Vasudeva, held a donkey’s legs to prevent it from making noise, lest the guards learn of Krishna’s birth and inform Kamsa, who was ready to kill him.

12. This refers to the story of Harischandra, a famous mythological king who, because of a curse, served Virabahu.

13. In the story of the churning of the Milky Ocean, a deadly poison emerged. Lord Shiva consumed it and held it in his throat.

14. This episode is from the Mahabharata.

15. A tilak is a decorative mark traditionally worn by Hindus on the forehead.

16. In the Mahabharata, the Pandavas were driven out of the capital by the Kauravas and were forced to live on alms.

17. Gandabherunda is a mythical bird of immense strength.

18. This refers to the story of Daksha, Shiva’s father-in-law. When Daksha’s daughter immolated herself in the sacrificial fire, Shiva created Veerabhadra, who killed Daksha.

19. According to a traditional story, after the demise of Sri Krishna, hunters forcibly carried away Krishna’s wives. Arjuna was unable to stop them.

20. This episode is from the Mahabharata.

21. According to the Puranas, the sage Agastya held all oceans inside his cheek.

22. This episode is from the Mahabharata.

23. In the Mahabharata, Arjuna depended on Krishna for almost everything. After Krishna’s demise, he became helpless.

24. Jyeshthadevi, the symbolic goddess of poverty, is said to be the sister of Lakshmi, the goddess of wealth. However, this relationship does not alter the position of Jyeshthadevi.

25. This refers to the final journey of the Pandavas in the Mahabharata, during which a dog also accompanied them.

26. This refers to the final mace duel between Bhima and Duryodhana in the Mahabharata.

27. This episode is from the Ramayana.

28. There is a belief that a lunar eclipse occurs when the demon Rahu swallows the Moon.

29. This episode is from the Mahabharata.

30. The second verse refers to the well-known story from the Bhagavata Purana, in which the elephant king Gajendra is caught by a crocodile and is ultimately rescued by Vishnu. This illustrates how even the mighty can become vulnerable.

● ● ●